COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది : 05 జూలై, 2024.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**విషయం : 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్నో ఏళ్ళుగా జైళ్ళల్లో మగ్గుతున్న ఖైదీలకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ...**

**అయ్యా!**

గత 10 సం॥లుగా అనేకమంది ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్ష అనుభవిస్తున్నారు. కొంతమంది ఖైదీలు తెలిసి, తెలియక, ఆవేశంతో చేసిన తప్పులకు వారి జీవితాలు బలి అవుతున్నాయి. ఫలితంగా వారి కుటుంబాలు అనాధలుగా మారాయి. మంచి పౌరులుగా జీవించే అవకాశం ఇవ్వమని ఈ ఖైదీలు కోరుతున్నారు. గతంలో మీరు ముఖ్యమంత్రిగా పని చేసిన ప్రభుత్వంలో ఇచ్చిన జీవోల ద్వారా 7 సం॥ల వాస్తవ శిక్ష, 3 సం॥ల రిమిషన్‌తో కలిపి 10 సం॥లు పూర్తయిన ఖైదీలందరికీ సామూహిక క్షమాభిక్ష ద్వారా విముక్తి ప్రసాదించారు. వందల ఖైదీల కుటుంబాలు సంతోషపడ్డాయి. కానీ 2020 నుండి వందలాది ఖైదీలు విడుదలకు నోచుకోలేదు. శిక్ష అనుభవిస్తున్న తమ వారు విడుదలవుతారని ఆశగా ఉదురుచూస్తున్న వందలాది కుటుంబాలకు నిరాశే మిగిలింది. మీరు వీరియందు దయతో సామూహిక క్షమాభిక్షతో వారి విడుదలకు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 7 సం॥ల వాస్తవ శిక్ష, 3 సం॥ల రెమిషన్ కలిపి 10 సం॥లు పూర్తి చేసుకున్న పురుష ఖైదీలకు మరియు 5 సం॥ల వాస్తవ శిక్ష, 2 సం॥ల రెమిషన్ కలిపి 7 సం॥ల శిక్షాకాలం పూర్తి చేసుకున్న స్త్రీ ఖైదీలకు సామూహిక క్షమాభిక్షతో విడుదల చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి